| 82. అల్ ఇన్ఫితార్ | సూరతుల్ ఇన్ఫిత్వార్ | 82 سُورَةُ الانفطار مَكِّيَّة |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| 1 ఆకాశం చీలిపోయినప్పుడు, | ఇజ స్సమాఉన్ ఫత్వరత్ (1) | إِذَا السَّمَآءُ انۡفَطَرَتۡ ١ |
| 2 నక్షత్రాలు రాలి (పడి) పోయినప్పుడు, | వ ఇజల్ కవాకిబున్ తత్సరత్ (2) | وَإِذَا الۡكَوَاكِبُ انۡتَثَرَتۡ ٢ |
| 3 సముద్రాలు ఉప్పొంగినప్పుడు, | వ ఇజల్ బిహారు ఫుజ్జిరత్ (3) | وَإِذَا الۡبِحَارُ فُجِّرَتۡ ٣ |
| 4 సమాధులు పెళ్ళగించబడినప్పుడు, | వ ఇజల్ కుబూరు బుత్త్సిరత్ (4) | وَإِذَا الۡقُبُوۡرُ بُعۡثِرَتۡ ٤ |
| 5 (అప్పుడు) ప్రతి ఒక్కనికీ తాను ముందుకు పంపుకున్నదీ, వెనుక వదలి పెట్టినదీ (అంతా) తెలిసి వస్తుంది. | అలిమత్ నఫ్సుమ్ మా కద్దమత్ వ అఖ్ఖరత్(5) | عَلِمَتۡ نَفۡسٌ مَّا قَدَّمَتۡ وَأَخَّرَتۡ ٥ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె: 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| 6 ఓ మానవుడా! ఉదాత్తుడైన నీ ప్రభువు పట్ల ఏ విషయం నిన్ను మోసంలో పడవేసింది? | యా అయ్యుహల్ ఇన్‌సాను మా గర్రక బి రబ్బికల్ కరీమ్ (6) | يَٰٓأَيُّهَا ٱلۡإِنسَٰنُ مَا غَرَّكَ بِرَبِّكَ ٱلۡكَرِيمِ ٦ |
| 7 (యదార్థానికి) ఆయనే నిన్ను పుట్టించాడు, నిన్ను చక్కగా తీర్చి దిద్దాడు, ఆపైన నిన్ను తగు రీతిలో పొందికగా మలిచాడు. | అల్లజీ ఖలకక ఫ సవ్వాక ఫ అదలక్ (7) | ٱلَّذِي خَلَقَكَ فَسَوَّىٰكَ فَعَدَلَكَ ٧ |
| 8 తాను కోరిన ఆకారంలో నిన్ను కూర్చాడు. | ఫీ అయ్యి స్సూరతిమ్ మా షాఅ రక్కబక్ (8) | فِيٓ أَيِّ صُورَةٖ مَّا شَآءَ رَكَّبَكَ ٨ |
| 9 ఎన్నటికీ కాదు, మీరైతే శిక్షా బహుమానాల దినాన్ని ధిక్కరిస్తు న్నారు. | కల్లా బల్ తుకజ్జిబూన బి ద్దీన్ (9) | كَلَّا بَلۡ تُكَذِّبُونَ بِٱلدِّينِ ٩ |
| 10 నిశ్చయంగా మీపైన పర్యవేక్ష కులు నియమితులై ఉన్నారు. | వ ఇన్న అలైకుమ్ ల హాఫిజ్వీన్ (10 | وَإِنَّ عَلَيۡكُمۡ لَحَٰفِظِينَ ١٠ |
| 11 (వారు మీ కర్మలను నమోదు చేసే) గౌరవనీయులైన లేఖకులు. | కిరామన్ కాతిబీన్ (11) | كِرَامٗا كَٰتِبِينَ ١١ |
| 12 మీరు చేసేదంతా వారికి తెలుసు సుమా! | యఅలమూన మా తఫ్అలూన్ (12) | يَعۡلَمُونَ مَا تَفۡعَلُونَ ١٢ |
| 13 నిశ్చయంగా పుణ్యాత్ములు(స్వర్గ) సుఖాలలో ఉంటారు. | ఇన్నల్ అబ్‌రార ల ఫీ నఈమ్ (13) | إِنَّ ٱلۡأَبۡرَارَ لَفِي نَعِيمٖ ١٣ |
| 14 మరి నిశ్చయంగా పాపాత్ములు నరకాగ్నిలో ఉంటారు. | వ ఇన్నల్ ఫుజ్జార ల ఫీ జహీమ్ (14) | وَإِنَّ ٱلۡفُجَّارَ لَفِي جَحِيمٖ ١٤ |
| 15 ప్రతిఫల దినాన వారు అందు లోకి ప్రవేశిస్తారు. | యస్స్వలౌనహా యౌమ ద్దీన్ (15) | يَصۡلَوۡنَهَا يَوۡمَ ٱلدِّينِ ١٥ |
| 16 వారు దాన్నుండి ఎన్నటికీ అదృశ్యం కాలేరు. | వ మా హుమ్ అన్‌హా బి గాఇబీన్ (16) | وَمَا هُمۡ عَنۡهَا بِغَآئِبِينَ ١٦ |

https://teluguislam.net/quran/



| ح ‌హ̣ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ̣ా అంటాము కదా! అలాగా. | خ ఖ̣ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంౘించి పలికినట్లు ఖ̣ అని ఉచ్ఛరించాలి. |
|---|---|---|---|
| ق క̣ | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ గ̣ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ̣ూఁ...అగ̣ూఁ... అన్నట్లు; గ̣టర్ గ̣ూఁ... అన్న పావురపు కూతలోని గ̣ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ̣ | **Fan** (ఫ్యాన్)లోని **'F'** లాగా. |

| | | |
|---|---|---|
| **17** ఆ ప్రతిఫల దినం ఎటువంటిదో నీకేం తెలుసు? | వ మా అద్‌రాక మా యౌము ద్దీన్ **(17)** | وَمَآ أَدْرَىٰكَ مَا يَوْمُ ٱلدِّينِ ﴿١٧﴾ |
| **18** మరి ఆ ప్రతిఫల దినం ఎటువంటిదో (దాని గురించి) నీకేం తెలుసు? | త్సుమ్మ మా అద్‌రాక మా యౌము ద్దీన్ **(18)** | ثُمَّ مَآ أَدْرَىٰكَ مَا يَوْمُ ٱلدِّينِ ﴿١٨﴾ |
| **19** ఆ రోజు ఏ జీవీ మరో జీవి కోసం ఏమీ చెయ్యజాలదు. ఆ రోజు సమస్త వ్యవహారాలు (అధికారాలన్నీ) అల్లాహ్ వద్దనే ఉంటాయి. | యౌమ లా తమ్లికు నఫ్సుల్ లి నఫ్సిన్ షైఅ. వల్ అమ్రు యౌమ ఇజిల్ లిల్లాహ్ **(19)** | يَوْمَ لَا تَمْلِكُ نَفْسٌ لِّنَفْسٍ شَيْـًٔا ۖ وَٱلْأَمْرُ يَوْمَئِذٍ لِّلَّهِ ﴿١٩﴾ |